# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 27 జనవరి , 2026 | పేజీలు :06


## అమరుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం



వివరాలు మెయిన్‌లో...

## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**ప్రజాపక్షం/లోకేశ్వరం:**లోకేశ్వరం మండలంలోని గోడిసేర గ్రామంలో ఎంజీఎన్ఆర్ఇజిఎస్ రూ.20 లక్షల నిధులతో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని రామారావు పటేల్ నిర్వహించారు.అలాగే జోహార్ పూర్ గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి రూ.12 లక్షల నిధులతో శంకుస్థాపనచేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు భద్రత లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని,ప్రహరీ గోడ నిర్మాణంతో విద్యార్థులకు పూర్తి రక్షణ కలుగుతుందని తెలిపారు.అలాగే,అంగన్వాడీ భవనం ద్వారా గర్భిణీ స్త్రీలకు ,చిన్న పిల్లలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో సర్పంచులు,మండల నాయకులు,ప్రజాప్రతినిధులు,అధికారులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**శుక్రవారం సభతో మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ* జిల్లాలో విజయవంతంగా సంక్షేమ పథకాల అమలు* గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి* జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్**




**ప్రజాపక్షం/కరీంనగర్:**జిల్లాలోని అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని, అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమన్వయం చేస్తూ జిల్లాను సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రం లోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులకు కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. 239 బస్సుల ద్వారా ఈ పథకాన్ని వినియోగించుకున్న 6 కోట్ల 33 లక్షల మంది మహిళ ప్రయాణికులు 278 కోట్ల రూపాయల లబ్ధి పొందారన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికీ జీరో బిల్లులు జారీ చేశామని, తద్వారా జిల్లాలోని ఒక లక్ష 71 వేల 622 సర్వీసులకు గాను 5 కోట్ల 26 లక్షల 12 వేల రూపాయల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఒక లక్ష 56 వేల 83 మంది లబ్ధిదారులకు 5 లక్షల 32 వేల 66 సిలిండర్ లను 500 రూపాయలకే అందించామని, ఇందుకుగాను 16 కోట్ల 44 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 79 వేల 541 మంది రైతులకు 622 కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని, రైతు భరోసా పథకం ద్వారా వానాకాలం సీజన్ ప్రారంభంలోనే ఒక లక్షా 90 వేలా 186 మంది రైతులకు 206 కోట్ల 62 లక్షల 96 వేల రూపాయలను ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈ యాసంగి కోసం 41 వేలా 897 మెట్రిక్ టన్నుల యూరియా ఇప్పటికే సరఫరా సరఫరా చేయడం జరిగిందని, రైతు బీమా ద్వారా మరణించిన రైతు కుటుంబాలకు 8 కోట్ల 80 లక్షల బీమా సొమ్మును అందజేసి ఆర్థిక చేయూత కల్పించామని తెలిపారు. పేదవారి

2లో

## గణతంత్ర దినోత్సవ వేడుకలు



జెండాను ఆవిష్కరించిన ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా క్యాంప్ కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ ల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ భక్తి గీతాలపై విద్యార్థుల నృత్యాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ శాఖల అభివృద్ధి కోసం మాట్లాడారు. పోలీస్ శాఖ, చేనేత జౌళి శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, అగ్నిమాపక శాఖ, ఎస్డీఆర్ఎఫ్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తమ తమ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్ళను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కలిసి పరిశీలించారు. వాటి వివరాలను ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.వ్యవసాయ, ఉద్యానవన శాఖ, మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, చేనేత & జౌళి శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక శాఖ, రోడ్డు రవాణా శాఖ శకటాలు పూర్తి వివరాలతో అద్భుతంగా తీర్చిదిద్దగా, విశేషంగా ఆకట్టుకుంది. దివ్యాంగుల కోసం స్కూటీ రెట్రోఫిటెడ్ మోటరైజ్డ్ 17, పలువురు విద్యార్థులకు ల్యాప్ టాప్, 5జీ స్మార్ట్ ఫోన్ పంపిణీ చేశారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్బంఘ రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. ఉత్తమ శకటాలు ప్రదర్శించిన శాఖల అధికారులు, విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన వివిధ శాఖలకు చెందిన 273 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందిచారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, డీ ఎస్ పీ నాగేంద్రచారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ సంఘ భవనానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/నేరడిగొండ:**నేరడిగొండ మండల కేంద్రంలో జాతీయ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో మంజూరైన మహిళా సమాఖ్య భవనానికి సోమవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్,చేతుల మీదుగా భూమి పూజ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలు ఎలక్షన్ మట్టుకే ఉండాలి ప్రజాభివృద్ధి పథకలలో పార్టీలకు అతీతంగా అందరూ కలిసమెలిసి గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని తద్వారా గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ సందర్భంగా మహిళ సమక్ష భవనం మంజూరు కావడం మహిళా మణులు సమావేశాలు వారి సాధక బాధకాలు తెలియడానికి వారి ఆత్మ గౌరవంగా ఉండడానికి దిక్సూచికగా ఈ మహిళా సమైక్య భవనాలు నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శేఖర్ ఏపిఎం లీలారాణి,సీసీలు మహిళా సంఘాల సభ్యులు,సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి మాజీ ఎంపీపీ,జడ్పీటీసీలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

సొంత ఇంటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. 202425 సంవత్సరంలో ఇంటిస్థలాలు ఉన్న 11 వేల 575 మంది అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించామని, ఈ జనవరి నాటికి వివిధ దశలలో ఉన్న 6059 గృహాలకు 128 కోట్ల 88 లక్షల రూపాయలు లబ్ధిదారులకు చెల్లించినట్లు తెలిపారు.

గత వానాకాలం సీజన్ లో 322 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 3 లక్షల 33 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, ఇందులో దొడ్డ రకం ధాన్యం ఒక లక్షా 90 వేల 720 మెట్రిక్ టన్నులు కాగా, సన్న రకం ధాన్యం ఒక లక్షా 42 వేల 346 మెట్రిక్ టన్నులు, ధాన్యం విక్రయించిన 63 వేల 830 మంది రైతులకు 795.67 కోట్ల రూపాయలను ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 3 లక్షల 18 వేల 436 రేషన్ కార్డులకు ప్రతి నెలా 5 వేల 600 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం రేషన్ దూకాణాల ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గత సంవత్సర కాలంలో 6 వేల 453 ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిల్లో జరిగాయి. అందులో 290 ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరగడం విశేషమన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా జిల్లాలోని మహిళలందరికీ 6 నెలలకు ఒకసారి సుమారు 40 వేల రూపాయల ఖరీదైన 54 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా చేయించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 3 లక్షల 17 వేలా 541 మంది మహిళలకు వైద్య పరీక్షలు పూర్తయ్యాయి.

ఒక లక్ష 9 వేల 548 మంది మహిళలు రెండవసారి ఆరోగ్య మహిళ సేవలను వినియోగించుకున్నారన్నారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు జిల్లా యంత్రాంగం విభిన్న కార్యక్రమాలతో ముందుకెళ్తోందన్నారు. బ్రిక్స్ టు బుక్స్, విద్యా వాహిని, వాయిస్ ఫర్ గర్ల్స్, కాన్షియెనసెస్ క్లబ్స్, టెడ్ ఎడ్ టాక్స్, బుధవారం బోధన, ఇంగ్లీష్ క్లబ్, విటమిన్ గార్డెన్స్ వంటి వినూత్న కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుపుతున్నామని తెలిపారు. వలస కార్మికులు, కూలీల పిల్లలు చదువుకు దూరం కావద్దని, సమీప పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పుస్తకాలు, యూనిఫామ్, భోజన వసతి కల్పిస్తున్నామని, గత ఏడాది 600 మంది వలస కూలీల పిల్లలు ఈ పాఠశాలల్లో చదవగా ఈ ఏడాది 580 మంది చేరారన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డెంటల్ విభాగం వైద్య అధికారులతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత డెంటల్ క్యాంపులు నిర్వహించి 21 వేల 581 మంది విద్యార్థులకు డెంటల్ పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. జిల్లాలోని 777 అంగన్వాడి కేంద్రాల ద్వారా 53 వేల 532 మంది గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు సేవలు అందిస్తున్నామని, శుక్రవారం సభ ద్వారా ప్రతి గ్రామంలో మహిళలు, పిల్లల సంపూర్ణ అభివృద్ధికి, ఆరోగ్యానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు, పోలీస్ యంత్రాంగం సమన్వయంతో గ్రామపంచాయితి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని, ఇందుకు జిల్లా యంత్రాంగం తరపున ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## పూజారులపై అనుచిత వాక్యాలు సరైన పద్ధతి కాదు

**ప్రజాపక్షం/ముత్తారం:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు దేవాలయ అర్చకులను, అనుచిత వ్యాఖ్యలతో దూషించడం, సరైన పద్ధతి కాదని పురోహితుడు నవీన్ శర్మ తీవ్రంగా ఖండించారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామంలోని వారి నివాసంలో ప్రజాపక్షం పత్రిక విలేకరితో నవీన్ శర్మ మాట్లాడుతూ మహా ప్రసిద్ధి గాంచిన కొండగట్టు పుణ్యక్షేత్రంలో ప్రతి రోజు పూజలు చేస్తున్న పూజారుల పై కొండగట్టు ఆలయ ఈవో శ్రీకాంత్ పూజారుల పైన ఇష్టానుసారంగా అనుచిత వ్యాఖ్యలతో కూడిన మాటలు మాట్లాడడం సరియైన పద్ధతి కాదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు అన్నారు.అర్చకులపై అన్యాయంగా దూషించిన ఈవో వెంటనే క్షమాపణలు తెలపాలని,లేని యెడల పురోహితుల ఆధ్వర్యంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు.

## తిరుమలలో 'ఖని' కళాకారుల ప్రదర్శన



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రథసప్తమి పురస్కరించుకొని తిరుమలలోని శ్రీవేంకటేశ్వర స్వామి మాడ వీధుల్లో సూర్యప్రభ, చంద్రప్రభ వాహనం, చిన్న శేష వాహనం ఊరేగింపుల్లో గోదావరిఖనికి చెందిన కోలాటం కళాకారులు పలు నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ఆదివారం రాత్రి జరిగిన ఈ ఉత్సవాల్లో గోదావరిఖనికి చెందిన కుందారపు సరస్వతి, పెరుమాండ్ల రజిత, హైదరాబాద్‌కు చెందిన బానోవత్ గణేష్, కీర్తిరెడ్డి, వనజ బృందాల సభ్యులు 22 మంది కోలాటం, కంజీరాలు, శబ్ద పరికరాలతో నృత్య ప్రదర్శనలు చేశారు. తి.తి.దే. ఆహ్వానం మేరకు కళాకారులు రథసప్తమి ఉత్సవాల్లో పాల్గొని ప్రదర్శనలు ఇచ్చినట్లు గోదావరిఖనికి చెందిన కోలాటం నృత్య శిక్షకుడు, తి.తి.దే. హిందూ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు మేడి తిరుపతి తెలిపారు.

## డివిజన్‌లో సిసి కెమెరాలు ప్రారంభం

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని పట్టణం ఉమ్మడి 43వ డివిజన్‌లో మేదరి శ్రీనివాస్ సహకారంతో ఏర్పాటు చేసిన 6 సీసీ కెమెరాలను ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ సోమవారం ప్రారంభించారు. రూ.60 వేలతో గణేష్ యువ మిత్ర మండలి మండపం ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన ఈ సీసీ కెమెరాల వల్ల కాలనీల్లో నేరాల నియంత్రణకు, నిందితులను గుర్తించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా దాత మేదరి శ్రీనివాస్‌ను కాలనీవాసులు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పెరుక శ్రీనివాస్, తలపల్లి రవి, మద్దెల రామస్వామి, బొడ్డు రమేష్, కలవేన సతీష్, మోర అశోక్, వడ్లకొండ అకాష్‌గౌడ్, సౌజన్య, శ్రీలత, కల్పన, సింగం శ్రీనివాస్, సతీష్, లెనిన్ మండల శ్రీనివాస్ అభిషేకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలి

### గ్రామసభలో ఏకగ్రీవ తీర్మాణం చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**ప్రజాపక్షం/చొప్పదండి:**మండలంలోని చాకుంట గ్రామ పాలకవర్గం, ప్రజల సమక్షంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని రాష్ట్ర పరిశీలకుడు నమిండ్ల శ్రీనివాస్, గౌస్‌ల ఆధ్వర్యంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఏకగ్రీవంగా తీర్మాణం చేయించి ఆమోదింపజేశారు. చాకుంట గ్రామంలో జరిగిన ప్రత్యేక గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులో చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. చొప్పదండి పట్టణ అభివృద్ధిలో భాగంగా 8వ వార్డులో రూ.4 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పట్టణ సుందరీకరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, పురం రాజేశం, పెరుమాండ్ల గంగన్న, ముద్దం తిరుపతి, కొట్టె అశోక్, మునిగాల చందు, సుధాకర్, గుంటి స్వరూప, శేఖర్, అఖిల్ తదితరులున్నారు.

## శ్రీకృష్ణవేణి పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**ప్రజాపక్షం/చొప్పదండి:**మండల కేంద్రంలోని శ్రీకృష్ణవేణి హైస్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.సత్తు మల్లేశంలు పాల్గొని జెండాను ఎగురేశారు. పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు వివిధ స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో ఆట పాటలతో అలరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కరెస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ సాంబరాజు, ఇన్‌చార్జి , పాఠశాల సిబ్బంది ఉన్నా రు.

## విద్యా సంస్థల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/కరీంనగర్:**జిల్లా కేంద్రం లోని పలు విద్యా సంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్, పారమిత, సిద్దార్థ, మానేరు, ఎస్ఆర్, ట్రినిటి, శాతావాహన యూనివర్సిటీ వంటి విద్యాసంస్థల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నిర్వహించిన వేడుకల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥ వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ నాయకుల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క నిర్విరామ కృషితో, మేధస్సుతో రూపొందించబడినటువంటి భారత రాజ్యాంగం ఇతర దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**పారమిత విద్యాసంస్థల్లో...**

నగరంలోని పారమిత విద్యాసంస్థలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా వివిధ పారమిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

**శాతవాహనలో యూనివర్సిటీలో...**

శాతవాహన విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవన కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ జాతీయ పతాకం ఎగరవేసి వందన సమర్పణ చేసి విద్యార్థులను, ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ, రాజ్యాంగానికి ఉన్న ఆవశ్యకతను గుర్తించి అందులో ఉన్న ఘనతంత్ర, సర్వసత్తాక, సామ్యవాద, ప్రజాస్వామిక, లౌకిక భావనలను అర్థం చేసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని విశ్వవిద్యాలయాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లడానికి కావలసిన తోడ్పాటును అందించాల్సిందిగా కోరుతూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ కౌన్సిలర్

**ప్రజాపక్షం/చొప్పదండి:**పట్టణానికి చెందిన 3వ వార్డు మాజీ కౌన్సిలర్ మహేశుని సంధ్య మల్లేశం సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం క్యాంపు కార్యాలయంలో వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, మాజీ చైర్మన్ గుర్రం నీరజ, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మునిగాల చందు, నాయకులున్నారు.

## అడస్టా ప్లే స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/చొప్పదండి:**77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అడస్టా ప్రైమరీ స్కూల్‌లో చైర్మన్ ముద్దం నరేందర్ ఆధ్వర్యంలో వేడుకలు వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా చొప్పదండి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావితర పౌరులని అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రమశిక్షణతో కూడిన పాఠశాలను నడిపించి విద్యార్థుల భవితకు బాటలు వేయడం అభినందనీయమని యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అంతకుముందు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారుల నృత్య రూపకం.. అబ్బురం, అద్భుతం!




**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్‌దాస్‌నగర్‌లోని యూనివర్సల్ ఐఐటిజేఈఈ, నీట్ ఫౌండేషన్ ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను సోమవారం ఘనంగా జరిపారు. జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉపన్యాసాలు, నృత్య రూపకాలు, కరాటే, యోగ ప్రదర్శనలు, ఫ్యాషన్ షో, కవాతులు అందరిని ఆకట్టుకున్నాయి. పాఠశాలస్థాయి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన తహసీల్దారు



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోయల్‌వాడ సమ్మక్క, సారాలమ్మ జాతర ఏర్పాట్లను అంతర్గాం తహసీల్దారు తూము రవీందర్ పటేల్ సోమవారం పరిశీలించారు. జాతర వద్ద జరుగుతున్న పనుల గురించి కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సదుపాయాలు కల్పించాలని సూచించారు. తహసీల్దారు వెంట జాతర కమిటి ఛైర్మన్ గీట్ల శంకర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ ధర్ని నరేందర్, ప్రధానకార్యదర్శి కోల రామ్మూర్తిగౌడ్, కార్యదర్శులు ఆవుల గోపాల్‌యాదవ్, బాలసాని సత్తయ్య గౌడ్, సోకల్ల అమృతమ్మ, కోశాధికారి చెన్న విష్ణు, మార్కెట్ కమిటి డైరక్టర్ పానగంటి సత్యనారాయణ, సభ్యులు శెట్టి లింగయ్య, తిరుపతి, సర్పంచి చంద్రారెడ్డి, మాజీ సర్పంచి పెంద్రు హన్మాన్‌రెడ్డి, ఇఒ రాజ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు బొడ్డు లింగమూర్తి, జి.నాగరాజులతోపాటు స్థానిక హెచ్‌కె ఫ్యాబ్రికేషన్, ఎరక్షన్, వెల్డింగ్ వర్క్స్ యాజమాని కంద పరమేశ్వరన్‌లు ఉన్నారు.

## మంజూరైన చెక్కు అందజేత

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో గత కొన్ని నెలల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మృతి చెందిన మాదం నాగరాజు మంజూరైన ఐదు లక్షల రూపాయలు ఎక్స్రేషియా చెక్కును అందజేశారు. ఈ మేరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం మృతుడి భార్య మాదం శిరీష కు సర్పంచ్ ఏలేటి వెంకట్ రెడ్డి, సబ్ డివిజన్ విద్యుత్ శాఖ అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు నాయకులు నల్ల రవీందర్ రెడ్డి బోయిని శేఖర్ భారతాల సందీప్ , సబ్ డివిజన్ విద్యుత్ అధికారులు ఉన్నారు.

## ఎల్లారెడ్డిపేట మండలంలో గణతంత్ర వేడులు



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండల కేంద్రంలోని 26 గ్రామాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించా రు. తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సుజాత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్తయ్య, పోలీస్ స్టేషన్ వద్ద రాహుల్ రెడ్డి, మండల విద్యాధికారి కృష్ణహరి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గౌరీ శంకర్‌తో పాటుగా జర్నలిస్టులు, సర్పంచ్ నర్సింహులు, వివిధ పార్టీలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూల మాలలు వేసి జాతీయ గీతంతో జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలకించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## భారత రాజ్యాంగంతో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ సమానత్వం



### ప్రతి ఒక్కరు హక్కులతో పాటు బాధ్యతలు కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్ల ప్రతి పౌరుడికి సమానత్వం స్వేచ్ఛ న్యాయం అందించిందని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుఎల్లాల రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తహసిల్ చౌరస్తాలో గల జగిత్యా ల ప్రెస్ క్లబ్ లో జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన రాజ్యాంగ విలువలు పాటిస్తూ దేశాన్ని ముందుకు నడిపించాలని అన్నారు. మన కు రాజ్యాంగం హక్కులతో పాటు కర్తవ్యాలను కూడా నేర్పిస్తుంది అన్నారు1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని ఆ రోజు నుంచి ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందన్నారు. రా జ్యాంగ హక్కులతోనే బాధ్యతలు నిర్వహించడంతో దేశంలో అభివృద్ధితోపాటు, స్వేచ్ఛతో జీవిస్తున్నామని పే ర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే ఐ జే యు జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, , అనుబంధ సంఘ సభ్యులు టివి సూర్యం, ఆదిల్ , సీనియర్ పాత్రికేయులు వేణుగోపాల్, పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, మల్లేశం, శ్రీనివాస్, కోశాధికారి శ్రీధర్ రావు, సంయుక్త కార్యదర్శి మహేష్, ఆర్గనైజింగ్ కా ర్యదర్శి కదర్ల రంజిత్ కుమార్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, కల్లెడ హరీష్ , మహేష్, వాసం రఘు కుమార్, మహమ్మద్ సాబీర్ అలీ, సంతోష్ కుమార్, దిండిగాల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, ఉపాధ్యక్షులు హైదర్ అలీ, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్ చింత నరేష్,, కార్యవర్గ సభ్యులు తాండ్ర శంకర్ గౌడ్ మనోజ్ నరేష్ శ్రీకాంత్ జర్నలిస్టులు ప్రదీప్, జిల్లా సత్యం, లక్ష్మి రెడ్డి, హనుమంతు పటేల్ ప్రవీణ్, ఫజల్, సిరిసిల్ల రాజేందర్ శర్మ,సంపత్ కుమార్, మోసిక్,ఈక్రముద్దీన్, రమేష్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

## ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



జెండాను ఆవిష్కరించిన ముస్లిం టౌన్ కమిటీ ప్రధాన కార్యదర్శి షాహిద్ పాషా

**ప్రజాపక్షం/ వేములవాడ టౌన్ :** వేములవాడ పట్టణంలోని అర్బా మసీద్ దగ్గర ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని వేములవాడ ముస్లిం మైనారిటీ ప్రధాన కార్యదర్శి షాహిద్ పాషా మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భార త రాజ్యాంగం రచించి తమ హక్కుల సాధన కోసం పోరా టం చేసే ఆయుధాన్ని భారత పౌరులకు ఇచ్చారని తెలియజేశారు. కుల మత భేదాలు లేకుండా అందరూ కలిసికట్టు గా ఉంటేనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వం ఉన్న దేశం మన దేశమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మస్జిద్ కమిటీ సదర్లు, ముస్లిం మైనారిటీ నాయకులు, పత్రిక విలేకరులు, ముస్లిం టౌన్ కమిటీ నాయకులు, కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ల సవరణ జిఒపై టియుడబ్ల్యుజె హర్షం

### నియోజకవర్గ స్థాయి, కేబుల్ ఛానల్ రిపోర్టర్స్ సైతం న్యాయం చేయాలి.

### రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ జీవో నెంబర్ 103 పై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం హర్షం వ్యక్తం చేసింది. యూనియన్ జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా లు మాట్లాడుతూ గతంలో తీసుకువచ్చిన 252 జిఒ పై టి యు డబ్ల్యు జే చేసిన పోరాట ఫలితంగా జర్నలిస్టు సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవరణ జీవో తేవడం, అందులో ప్రధానంగా అందరి జర్నలిస్టుల మాదిరిగానే డెస్క్ జర్నలిస్ట్ సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీచేస్తామని చేస్తున్నారని స్పష్టం చేయడం అభినందనీయం అన్నారు. మండల స్థాయి లో లక్షన్నరకు పైగా జనాభా ఉన్నచోట అదనపు కార్డులు ఇస్తామని పేర్కొనడంతోపాటు కల్చరల్, స్పోర్ట్స్, సినిమా జర్నలిస్టులకు సైతం ప్రత్యేకంగా కార్డులు జారీ చేస్తానని ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జీవో మారడం టియుడబ్ల్యూజే సాధించిన విజయంగా వారు పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో వచ్చిన 239 జీవో ప్రకారం వచ్చినన్ని అక్రిడేషన్ కార్డులు ఈ సవరణ జీవో అనంతరం కూడా ఆ స్థాయిలో రావడంలేదని విషయం తేటతెల్లమైందన్నారు. కార్డుల సంఖ్య భారీగా తగ్గనున్న నేపథ్యంలో ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేసి 239 జీవో ప్రకారం జారీ అయిన కార్డుల సంఖ్యనే వర్తింప చేయాలని కోరారు. గతంలో రాష్ట్రస్థాయిలో కేబుల్ ఛానల్ లకు 12 కార్డులు చొప్పున ఐ అండ్ పి ఆర్ ద్వారా జారీ చేశారని, ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఈ సవరణ జీవోలో కేబుల్ చానల్స్ అంశమే లేకపోవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. యూనియన్ గా మా అభిప్రాయాన్ని చెప్పినప్పటికీ కేబుల్ చానల్స్ విషయంలో, నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఇచ్చే కార్డుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. ఈ విషయమై సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ను వెంటనే కలిసి మరోమారు చర్చిస్తామని, అప్పటికీ స్పందించకపోతే ఈ రెండు అంశాలపై భవిష్యత్ కార్యాచరణ త్వరలో వెల్లడిస్తామన్నారు. లేనియెడల మరోసారి ఆందోళన బాటతప్పదని హెచ్చరించారు.

## ఐదు నెలల చిన్నారి మృతి

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చిన ఓ దంపతుల చిన్నారి మృత్యువాత పడిన సంఘటన ఆదివారం జరిగింది. స్థానిక ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన దుర్గం శేఖర్ తన భార్య , ఇద్దరు కవల పిల్లలతో కలిసి ఉదయం కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చారు. దర్శనానికి ముందుగా తన భార్య పిల్లలతో కలిసి కోనేర్ లో స్నానం చేసి గుడిలోకి వెళ్లి స్వామివారిని దర్శించుకుని బయటికి వచ్చేటప్పటికి తన ఇద్దరి పిల్లలలో 5 నెలల చిన్నారిలో కదలిక లేకపోయేసరికి ఆందోళనకు గురైన తల్లిదండ్రులు హుటాహుటిన జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పాపను పరీక్షించి మృతి చెందిందని తెలిపారు. తండ్రి శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో విద్యుత్తు శాఖలక్ లైన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నవి. నరేందర్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు దక్కింది. సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నార్త్ అండ్ పవర్ డిస్ట్రిబ్యూషన్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. నరేందర్ అవార్డుకు ఎంపిక అయిన సందర్భంగా ధర్మపురి మండలంలోని పలువురు నాయకులు అధికారులు,సహచర ఉద్యోగులు నరేందర్ ను అభినందించారు.

## శతాధిక వృద్ధురాలు మృతి

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నాగారం గ్రామంలో శతాధిక వృద్ధురాలు మృతి చెందింది. గ్రామ మాజీ సర్పంచ్ రూపు సత్తెమ్మ అత్తగారైన రూపు గుండమ్మ(107) వయోభారంతో ఆదివారం కన్నుమూశారు. గుండమ్మకు ఐదుగురు కొడుకులు,ఇద్దరు కూతుళ్లు.ముని మనవలు,మనవరాళ్లు ఉన్నారు. మొన్నటి పంచాయితీ ఎన్నికల్లో గుండమ్మ తన ఓటు హక్కు వినియోగించుకుని పలువురికి ఆదర్శంగా నిలిచింది.ఆమె సజ్జ, జొన్నరొట్టె, అంబలి, రాగిముద్ద, పాలు పెరుగు ఎక్కువగా తీసుకుని ఆరోగ్యంగా ఉండేదని కుటుంబసభ్యులు తెలిపారు.సోమవారం గుండమ్మ అంత్యక్రియలు జరగ్గా కుటుంబ సభ్యులతోపాటు గ్రామస్తులంతా కన్నీటి వీడ్కోలు పలికారు.

## జడ్జి చేతుల మీదగా అవార్డు అందుకున్న న్యాయవాది



చెన్నాడి విశాల్ ఆదిత్య రావు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన న్యాయవాది చెన్నాడి విశాల్ ఆదిత్య రావు పలు సేవ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అనేక పీడిత వర్గాల సమస్యలను తెలుసుకొని ప్రజలకు అండగా నిలిచినందుకు వారి సేవలను గుర్తించి సోమవారం జిల్లా కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని న్యాయవాది వృత్తి సేవలలో భాగంగా జిల్లా జడ్జి రత్న పద్మావతి చేతుల మీదగా ఉత్తమ సేవలకు గాను అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా న్యాయవాది విశాల్ ఆదిత్యరావు మాట్లాడుతూ తనకు ఎవడు రావడం ఆనందంగా ఉందని ఇది స్ఫూర్తితో మరింత మెరుగ్గా సేవలు అందిస్తానని తెలిపారు.దీనికిగాను పలువురు అభినందనలు తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు











**ప్రజాపక్షం / హుజురాబాద్:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండల రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్స్ ఆద్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సుంకర మాధవి రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొల్లు మహేందర్, కోశాదికారి సదానందం, జాయింట్ సెక్రటరీ సురేష్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మంచికట్ల రవీందర్, కందుకూరి బాస్కర్, చినమల్ల ప్రసాద్ బాబు, పిట్ట శ్రీనివాస్, దాస్ కుమారస్వామి, దాసి రవీందర్, సతీష్, దేవేందర్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

**కొత్తపల్లి:**నగరంలోని పారమిత విద్యాసంస్థల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా వివిధ పారమిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సంధర్భంగా పాఠశాల చైర్మన్ ఇ.ప్రసాదరావు, పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, వినోద్‌రావు, రాకేష్‌రావు, అనూకర్‌రావు, వియుయం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

**కరీంనగర్‌టౌన్:**నగరంలోని సీతారాంపూర్‌లోగల ఐవివై విద్యాసంస్థలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పాఠశాల వ్యవస్థాపకులు పసుల మహేష్, డైరెక్టర్ పసుల జయశ్రీ, ప్రిన్సిపల్ కోల మాలతిల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వివిధ దేశాల సంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించేలా వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. గెలుపొందిన విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.

**కరీంనగర్‌టౌన్:**నగరంలోని కట్టరాంపూర్‌లోగల కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్‌లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలతో తమ ప్రతిభను ప్రదర్శించి స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ప్రిన్సిపాల్ అర్చన, వైస్ ప్రిన్సిపాల్ పెద్ది సందీప్, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

**కరీంనగర్‌టౌన్:**శాతవాహన విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవన కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ జాతీయ పతాకం ఎగురవేసి వంద సమర్పణ చేశారు. కార్యక్రమంలో ఓఎస్‌డి టు విసి డా.హరికాంత్, పరీక్షల నియంత్రణ అధికారి డా.సురేష్ కుమార్, కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్ డా.జాఫర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డా.పద్మావతి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.రమాకాంత్, స్పోర్ట్స్ సెక్రటరీ డా.మునావర్, అకాడమిక్ డైరెక్టర్ డా.సరసిత, డా.జయంత, డా.హుమేరా, సహాయ రిజిస్ట్రార్లు కిషోర్, ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

**పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో పి.శశికళ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ పర్యవేక్షణాధికారి, మండల పంచాయతీ అధికారి, ఈజీఎస్ ఎపీవో, కార్యాలయ సిబ్బంది, గ్రామ పరిపాలన అధికారులు పాల్గొన్నారు.

**ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ ప్రైవేటు, పార్టీ కార్యాలయాల్లో కుల సంఘాలలో ఆయా సంఘాల అధ్యక్షులు అధికారులు,నాయకులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్,మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు చిలుముల లావణ్య లక్ష్మ ణ్,తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పత్తి రవీందర్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాసరావు, ధర్మపురి పోలీసు సర్కిల్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలపాటి రామ్ నర్సింహారెడ్డి, ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ ఇంచార్జ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జమీల్, ఫారెస్ట్ కార్యాలయంలో ఏఫ్ఆర్ఓ శ్రీనాథ్, మున్నూరు కాపు సంఘం భవనంలో అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్, పద్మశాలి సేవా సంఘంలో అధ్యక్షుడు కొంక సుధీర్ కుమార్ ఆర్ఎంపి, పిఎంపి సంఘ భవనంలో అధ్యక్షుడు వేముల నరేష్ జెండా ఎగరవేసి వందనం చేశారు. ఉదయం ధర్మపురి పట్టణంలోని వివిధ పాఠశాల విద్యార్థులు పట్టణ పురవీధుల గుండా ప్రభాత భేరి నిర్వహించారు అనంతరం నుండి చౌక్ వద్ద పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు పలువురిని అలరించాయి.

**ఇబ్రహీంపట్నం:**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేశపూర్ గ్రామంలో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద జెండాను గ్రామ ఉపసర్పంచ్ భాజనోళ్ళ శ్రీధర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, గ్రామస్తులు,యువకులు ,తదితరులు పాల్గొన్నారు.

**చందుర్తి:** జనవరి 26 సోమవారం మండల వ్యాప్తంగా జెండా పండగా ఘనంగా జరిగింది. 77 వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలం లోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాలు , వివిధ కుల సంఘాల ఆధ్వర్యం లో జాతీయ పతాకావిష్కరణ గావించారు. మండల కేంద్రం లోని గ్రామ పంచాయితీ ఆవరణలో సర్పంచ్ పులి సత్యం , బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ , పోలీస్ స్టేషన్ లో సీఐ వెంకటేశ్వర్లు , ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగాల తిరుమల్, తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ , మండల పరిషత్ కార్యాలయం లో ఎంపిడీఓ రాధ , సెస్ కార్యాలయం లో డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు ,బీజేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా,బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా,వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాలు, ప్రభుత్వ దావాఖాన , బ్యాంకులు , ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,శ్రీ కృష్ణ యాదవ సంఘం , వివిధ కుల సంఘాల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన జెండాలను ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు.

**వీర్నపల్లి:**వీర్నపల్లి మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సో మవారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా స ంస్థలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయ ంలో తహసిల్దార్ ముక్తార్ పాషా, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ వేముల లక్ష్మ ణ్, మ ండల ప్రజా పరిత్ కార్యలయంలో ఎంపీడీఓ బి శ్రీలేఖ తో పాటు వివిధ పార్టీల నాయకులు, అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు భారత రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయా జెండాను ఎగురవేశారు.

**వేములవాడ టౌన్:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణం 11వ వార్డ్ లో ఇండిపెండెన్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జువ్వాడి ప్రశాంత్ రవు అధ్యక్షత గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ వేడుకల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ సినియర్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గడ్డం హనుమాండ్లు పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మరియు కాలనీ వాసులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

**రామగిరి :**77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి సంస్థ రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో జి.యం. కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్, ఎస్వోటుజియంలు యం. రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, సేవా సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**గొల్లపల్లి :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా గొ ల్లపల్లి మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలతో పాటు ఆ యా గ్రామాల లోని గ్రామపంచాయతీ,ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేం ద్రాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలునిర్వహించిస్వీట్లు పంపిణీ చేశా రు.

**మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వసంత,మండల పరిషత్ కార్యాలయంలో, ఎంపీడీవో స్వాతి, ఎంఈఓ ఆఫీస్ వద్ద జయసింహారావు, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ రవి,స్థానిక ఎస్సై నరేష్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మరోపక్క బిజెపి పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు త్రివర్ణ పతా కాన్ని ఎగురవేసి జాతీయ గీతాలాపన గావించా రు.









# దేశ ఇంధనరంగ అభివృద్ధికి ఎన్‌టిపిసి కృషి

ఇ.డి. సమంత

ఎన్‌టిపిసిలో ఘనంగా

గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం ఎన్‌టిపిసి విద్యుత్తు కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పీటీఎస్ లోని మహాత్మాగాంధీ స్టేడియంలో జరిగిన వేడుకల్లో ఎన్‌టిపిసి ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు, విద్యార్థులు, సిఐఎస్‌ఎఫ్ పోలీసులు ఉత్సాహంగా పాల్గొని తమ దేశభక్తిని చాటారు. ఎన్‌టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్(ఆర్అండ్‌టి) చందన్‌కుమార్ సమంత జాతీయ జెండాను ఎగురవేశారు. సిఐఎస్‌ఎఫ్ సిబ్బంది, పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన కవాతులు, నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఈ.డి. మాట్లాడుతూ, రామగుండం ఎన్‌టిపిసి ఉద్యోగుల అంకితభావం, నిబద్ధత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. దేశ ఇంధన రంగం అభివృద్ధికి ఎన్‌టిపిసి విశేష కృషి చేస్తున్నదని, ఇందులో ఉద్యోగుల పాత్ర గణనీయమైనదని వారి కృషిని కొనియాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డులను ఈ.డి. ప్రధానం చేశారు. ఎన్‌టిపిసి ఆస్పత్రిలో రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంఎస్ అధ్యక్షురాలు రాఖీ సమంత, అన్ని విభాగాల జనరల్ మేనేజర్లు, ఉన్నతాధికారులు, సిఐఎస్‌ఎఫ్ ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 'సింగరేణి'తోనే దక్షిణ భారతానికి వెలుగులు

✻ ఆర్‌జి-1 జీఎం డి.లలిత్‌కుమార్



**ప్రజాపక్షం/గోదావరిఖని :** బొగ్గు ప్రభుత్వ రంగ సంస్థలలో సింగరేణి దేశంలో ఉత్తమమైన సంస్థగా నిలిచిందని, దేశ పారిశ్రామిక ప్రగతిలో, ముఖ్యంగా దక్షిణ భారత దేశానికి వెలుగులు అందించడంలో సింగరేణీయులందరూ భాగస్వామ్యులుగా ఉండటం గర్వ కారణంగా ఉందని గోదావరిఖని సింగరేణి ఆర్‌జి 1 జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక జీఎం కార్యాలయం, జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ జెండాను జీఎం లలిత్‌కుమార్ ఆవిష్కరించారు. ఎస్అండ్‌పిసి, సెక్యూరిటి సిబ్బంది, సింగరేణి పాఠశాలల విద్యార్థుల కవాతులు, నృత్య ప్రదర్శనలు, గాలిలోకి బెలూన్లను వదిలే దృశ్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జీఎం ప్రసంగిస్తూ, సింగరేణి సంస్థ ఈ యేడాది ఆర్థిక సంవత్సరానికిగాను నిర్ధేశించిన లక్ష్యానికి 85 శాతం సాధించిందన్నారు. మేడిపల్లి ఒసిపి వద్ద రూ.3 వేల కోట్లతో 500 మె.వా. పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంటును సింగరేణి సంస్థ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే దీనికి సంబంధించి డీపీఆర్ రూపొందించే పనులను వాప్కొస్ సంస్థకు అప్పగించినట్లు తెలిపారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను జీఎం ప్రశంసిస్తూ వారికి బహుమతులు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ1 సేవా అధ్యక్షురాలు డి.అనిత లలిత్‌కుమార్, జీఎం(క్వాలిటి) సుజాయి మంజుందర్, ఎఐటీయూసి డిప్యూటి సెక్రటరీ మడ్డి ఎల్లయ్యగౌడ్, సీఎంవోఐ అధ్యక్షుడు బి.మల్లేష్, ఎస్వోటూ జీఎం చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్ రావు, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్‌రెడ్డి, అధికారులు నాగేశ్వర్‌రావు, డాక్టర్ అంబిక, అంజనేయులు, చిలుక శ్రీనివాస్, డి.రమేష్, సాయిప్రసాద్, జితేందర్‌సింగ్, వరప్రసాద్, కుమారస్వామి, ధనలక్ష్మి భాయి, పైడిశ్వర్, రమేష్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నగరపాలికలో గణతంత్ర వేడుకలు







**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని లోని రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ జాతీయ జెండాను ఎగురవేశారు. నగర ప్రజలకు, కార్పొరేషన్ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందిస్తున్న సిబ్బందిని ఆమె ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈ. పీవీ రామన్, డిప్యూటి కమిషనర్ నాయిని వెంకటస్వామి, పలువురు అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

**అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల తహసీల్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దారు తూము రవీందర్ పటేల్ జాతీయ జెండా ఎగురవేశారు. ముందుగా పోలీసు వందనం స్వీకరించారు. విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు, పండ్లు అందజేశారు. కార్యాలయ అవరణలో ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.తిరుపతి, ఎంపీవో బైరి వేణుమాధవ్, టిటిఎస్ అంతర్గాం సర్పంచి అంబోతు రవికుమార్ నాయక్, గిర్దావర్లు రమేష్, శ్రీమాన్, సిబ్బంది పాల్గొన్నారు.

**మల్లాపూర్ :** మండలంలోని రాఘవపేట గ్రామంలోని ప్రధాన రహదారిపై వున్న హిందుస్థాన్ పెట్రోలియం బంకు ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కాగా బంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ప్రోప్రైటర్ సుద్దాల మానస కార్తీక్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్, ఉప సర్పంచ్ మద్దెల నరసయ్య, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు వివిధ పార్టీల నాయకులు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.



## 'వైండింగ్' అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని ఎలక్ట్రికల్, మోటార్ వైండింగ్ వర్క్స్ దుకాణ యాజమానుల వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా టిటిఎస్ అంతర్గాం సర్పంచి అంబోతు రవికుమార్ నాయక్, అధ్యక్షులుగా మాటేటి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా దొంతుల క్రాంతికుమార్, కోశాధికారిగా కొత్తూరి విజేందర్, ఉపాధ్యక్షులుగా ఆముల లక్ష్మీపతి, ఆడెపు అరవింద్, గౌరవ సలహాదారులుగా పల్లె రఘుపతిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అంతర్గాం మండల అధ్యక్షుడు ఎనగందుల శ్రీకాంత్, ఎలిగేటి లింగయ్య, అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలకు బీరువా అందజేత

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన కొలిపాక రమేష్‌రెడ్డి జ్ఞాపకార్థంగా అతడి కుటుంబసభ్యులు సోమవారం బీరువాను ఉచితంగా అందజేశారు. గత పదిహేనుళ్లుగా రమేష్ రెడ్డి జ్ఞాపకార్థంగా సేవా కార్యక్రమాలు చేపడ్తున్నట్లు కుటుంబసభ్యులు కొలిపాక మహేందర్‌రెడ్డి, వనితారెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఆముల శ్రీనివాస్, ఉప సర్పంచి కరివేద స్రవంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కొలిపాక శరణ్య మధుకర్‌రెడ్డి, వార్డు సభ్యులు బోయపాటి కుమార్, పైడిపల్లి విజయ్‌గౌడ్, తమ్మనవేని కోమల, ఆడెపు ప్రేమవాణి, కార్యదర్శి నవీన్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పుట్ట శ్రీనివాస్ యాదవ్, నాయకులు బండి శ్రీనివాస్‌గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందల్వాయి ఏకలవ్య పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాక్షం/నిజామాబాద్ :** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలలో 2026–27కు గాను 6వ తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రమేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాఠశాలలో ప్రవేశం పొందటానికి ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆరవ తరగతిలో ప్రవేశం కోరే విద్యార్థులు 2013 మార్చి 31 నుండి 2016 మార్చి 31 మధ్య జన్మించి ఉండాలని వివరించారు. దివ్యాంగులైన పిల్లలకు నిబంధనల మేరకు రెండు సంవత్సరాల వయో సడలింపు ఉంటుందని, దరఖాస్తు చేసుకునే విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం సంవత్సరానికి 2 లక్షలకు మించకూడదని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఫిబ్రవరి 20 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## మండల వ్యాప్తంగా ఘనంగా 77వ గణతంత్రం

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలో సర్పంచులు జెండా ఆవిష్కరణ చేయగా మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ బద్దం గోపి, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ వరప్రసాద్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో చిప్ప గణేష్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ నవీన్ కుమార్, ఎం ఈ ఓ కార్యాలయం వద్ద మధు, అగ్రికల్చర్ కార్యాలయం వద్ద ఏవో రాజ్ కుమార్, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ నరేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, కుల సంఘాలు, వివిధ పార్టీ కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. అంతకుముందు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వివిధ దేశభక్తుల, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణతో గ్రామంలో ర్యాలీ తీసారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్తులను అలరించాయి. ఆయా గ్రామాల ఉపసర్పంచులు, అధికారులు, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర వేడుకలు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు పాఠశాలలు యువజన సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అట్టహాసంగా జరిగాయి. సందర్భంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఇన్చార్జి తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు,అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఏర్పాటుచేసిన కల్చరల్ ప్రోగ్రాంలో విద్యార్థులు వివిధ వేషధారాలతో నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. అదేవిధంగా ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు ఉన్నారు.

# మిన్నంటిన గణతంత్ర వేడుకలు







**ప్రజాపక్షం/తిర్యాణి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో జాతీయ పతాకాలను ఆవిష్కరించి మువ్వన్నెల జెండాకు వందనం సమర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ వేముల మల్లేష్ జెండా ఎగురవేసి ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని కొమరం భీం చౌరస్తాలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కౌటాల :** కౌటాల మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రమోద్ జెండా ఎగురవేయగా, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కోట ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారిని ప్రేమలత, విద్య వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి హన్మంతు జాతీయ పతాకాలను ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

**పెంచికల్‌పేట్ :** మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత ఉత్సాహంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, గ్రామ పంచాయతీల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తిరుపతి, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ అల్బర్ట్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. పోలీస్ స్టేషన్‌లో ఎఎస్ఐ ప్రభాకర్, అటవీశాఖ కార్యాలయంలో రేంజ్ అధికారి అనిల్ కుమార్ జెండా ఎగురవేశారు. మండల వనరుల కేంద్రంలో విద్యాధికారి రమేష్ బాబు, రైతు వేదిక వద్ద ఎఇఒలు గౌసియా బేగం, వంశీ, పశువైద్యశాలలో వైద్యాధికారి రాకేష్ పతాకావిష్కరణ చేశారు. విద్యా సంస్థల్లో భాగంగా కెజిబివిలో ప్రత్యేక అధికారి కవిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల, రమేష్ బాబు, చేడువాయి పాఠశాలలో అశోక్ చందర్ జెండా ఆవిష్కరించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఆశ్రిన్, మండల సమైక్య కార్యాలయంలో ఎపిఎం అశోక్, ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు వెంకటేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, అధికారులు ఈ వేడుకల్లో పాల్గొని గణతంత్ర దినోత్సవ సందేశాన్ని అందించారు.

**కేరమేరిలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా**

**ప్రజాపక్షం/కేరమేరి :** మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, గ్రామ పంచాయతీల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి వందనం సమర్పించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గోడం సంతోష్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ సురేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నాయిని మధుకర్ పతాకావిష్కరణ చేశారు. రైతు వేదిక వద్ద ఎఇఒ వెంకటేష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, మండల సమైక్య కార్యాలయంలో ఎపిఎం ముక్తాశ్వర్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కేరమేరి గ్రామ పంచాయతీలో సర్పంచ్ పెందూర్ ఆనంద్ రావు జెండా ఎగురవేయగా, ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు పాల్గొని గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**లక్షెట్టిపేట :** లక్షెట్టిపేట మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టు ఆవరణలో అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి వందనం సమర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దిలీప్ కుమార్ జెండా ఎగురవేయగా, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అభివృద్ధి అధికారి సరోజ జాతీయ పతాకావిష్కరణ చేశారు. కోర్టు ఆవరణలో జడ్జ్ సాయి కిరణ్ జెండాను ఆవిష్కరించి రాజ్యాంగ స్ఫూర్తిని చాటి చెప్పారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు తొలిసారిగా జాతీయ పతాకాలను ఆవిష్కరించి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో దేశభక్తి నినాదాలు మిన్నంటాయి. ఈ వేడుకల్లో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువజన సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**మందమర్రి :** మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. జనరల్ మేనేజర్ కార్యాలయం, సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిబ్బంది, విద్యార్థుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన 10 మంది ఉత్తమ ఉద్యోగులను ఆయన ఘనంగా సన్మానించారు. కోల్ ఇండియా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన నీలాల శ్రీనివాస్ బృందానికి బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధికారులు జివిఎల్ ప్రసాద్, రమేష్, అశోక్, బాలాజీ భగవతి, సత్యనారాయణ, ఎఐటియుసి నాయకులు సత్యనారాయణ, వివిధ గనుల అధికారులు, కార్మికులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తానూర్ :** మండల కేంద్రమైన తానూర్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో,పాఠశాలల్లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీధర్,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేందర్ నాథ్,విద్యా వనరుల కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీధర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ జదావ్ సుగంధ బాయిమాధవ్ పటేల్,రైతు వేదికలో మనీషా,కస్తూర్బా గాంధీ పాఠశాలలో అలేఖ్య,జిల్లా పరిషత్ పాఠశాలలో తాలోడ్ సాయిబాబు,భగత్ సింగ్ చౌక్ లో విట్టల్, ప్రెస్ క్లబ్‌లో విలేకరి రాందాస్,సోసైటీ కార్యాలయంలో సీఈవో సాయరెడ్డి,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ జుబేర్,పిహెచ్‌సి హాస్పిటల్లో భాస్కర్, సమాఖ్యా సంఘ కార్యాలయంలో సులోచన రెడ్డి,గ్రామీణ బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్ గౌతమ్,ఈజీఎస్ కార్యాలయంలో ఏపీఓ శివలింగయ్య,సబ్ స్టేషన్‌లో ఏఈ జాదవ్ ప్రదీప్,ఆయా ప్రైవేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**సారంగాపూర్ :** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో వందేమాతర గీతంతో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తాసిల్దార్ కార్యక్రమంలో తాసిల్దార్ సంధ్యారాణి, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మి కాంత్‌తోపాటు ఆయా ప్రభుత్వ కార్యాలయంలో, గ్రామపంచాయతీల్లో యువజన సంఘాల్లో అధికారులు,ప్రజాప్రతినిధులు,నాయకులు,యువకులు త్రివర్ణ పతాకాన్ని అవిష్కరించారు.గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అలాగే ప్రభుత్వ పాఠశాలలతోపాటు ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు జాతీయ నేతల వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటపాటలతో రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని వివరించారు. మండల కేంద్రంలోని వింధ్య పాఠశాలలో రాణి రుద్రమదేవి గ్రామంలో గుర్రంపై ఊరేగింపుతో ప్రత్యేక ఆకర్షణంగా నిలిచారు.

**నందిపేట్ :** నందిపేట్ మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, గ్రామ పంచాయతీలలో నూతన సర్పంచ్‌లు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, విద్యార్తులకు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు.

**బోధన్ :** బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ రజక సంఘం ఆధ్వర్యంలో భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం పెద్దలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు బాలమల్లు, రాములు, రాజేష్, బాలరాజు, శ్రీనివాస్, సాయచంద్, బాను ప్రకాష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

**బోధన్ :** బోధన్ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఏసీపీ కార్యాలయం, మున్సిపల్, తహసీల్దార్, పోలీస్ స్టేషన్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని శక్కర్ నగర్ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో గణతంత్ర వేడుకల సందర్భంగా విద్యార్థులు వేషాధారణలు ఆకట్టుకున్నాయి. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, పెద్దలు బహుమతులు ప్రధానం చేశారు.

**నిజాంసాగర్ :** జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్ మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకం రెపరెపలాడింది. ఇందులో భాగంగా అచ్చంపేట్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రాంరెడ్డి పతాకావిష్కరణ చేశారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సాయిభుజంగరావు, మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ శివకృష్ణ పతాకావిష్కరణ చేశారు. రాజ్యాంగ రచనలో డా.బీఆర్ అంబేద్కర్ పాత్రను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచు లక్ష్మయ్య, ఉపాధ్యాయులు జోసెఫ్, ప్రవీణ్‌కుమార్, సంతోష్‌కుమార్, సమత, రమాదేవి, హిమబిందు, సీఆర్‌పీలు వరలక్ష్మీ, శ్రీధర్‌కుమార్, సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.











